క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు గోపిచంద్ ఎంపిక



గరిడేపల్లి : మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న గుంజా గోపిచంద్ కబడ్డీ పోటీల్లో 67వ నేషనల్ స్కూల్ గేమ్స్– 2022కి అండర్– 17 విభాగంలో ఉమ్మడి నల్లగొండ నుంచి ఎంపికై వరంగల్‌లో త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆడనున్నట్లు ప్రిన్సిపాల్ ఐతరాజు సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గోపిచంద్‌ను పీడీ ప్రమీల, ఉపాధ్యాయులు అభినందించారు.

పేద కుటుంబానికి చేయూత



నిత్యావసర సరుకులు, మెడిసిన్ అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

కోదాడఅర్బన్ : వాసవీ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ కుమార్తె ఆముక్త మాల్యద జన్మదినం సందర్భంగా కోదాడ పట్టణంలో పేదరికంలో ఉన్న ఆదినారాయణ కుటుంబానికి వాసవీ క్లబ్ కోదాడ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను గురువారం అందజేశారు. ఆదినారాయణ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయనకు నెలకు సరిపడా మెడిసిన్ కూడా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపీసీ చల్లా విజయశేఖర్, రిజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, ఆర్ఈసీ హైమావతి, చల్లా లక్ష్మీనర్సయ్య, రంగా కోటేశ్వరరావు, లక్ష్మణ్, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, రంజిత్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రియా సిమెంట్ పరిశ్రమలో నేడు ఉచిత వైద్య శిబిరం

మేళ్లచెరువు : మండలంలోని రామపురం పరిధిలో గల ప్రియా సిమెంట్ పరిశ్రమలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పరిశ్రమ ఆధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని యశోద హస్పిటల్ డాక్టర్లచే గుండె, ఎముకలు, కీళ్లు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసరప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రిటైర్డ్ హెచ్ఎం దేవభిక్షం మృతి తీరని లోటు

హుజూర్‌నగర్ : రిటైర్డ్ హెచ్ఎం బండారు దేవభిక్షం మృతి తీరని లోటని పలువురు నాయకులు అన్నారు. హుజూర్‌నగర్‌లోని శ్రీనగర్‌కాలనీలో గురువారం మృతి చెందిన రిటైర్డ్ హెచ్ఎం మృతదేహంపై వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. హెచ్ఎం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవభిక్షం ఎంతో మంది విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు షేక్ సైదా, వల్లపుదాసు కృష్ణ, గల్లా వెంకటేశ్వర్లు, ఎల్లమ్మ వెంకటేశ్వర్లు, యూసఫ్, మీరా బాషా, మురళి, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

సీపీఐ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలి

నేరేడుచర్ల : ఈనెల 26వ తేదీ నుంచి నిర్వహించబోయే సీపీఐ 99వ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు కోరారు. గురువారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల కోసం సీపీఐ అనేక పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడేందుకు సీపీఐ పార్టీ ముందుంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ కార్యదర్శి కత్తి శ్రీనివాస్‌రెడ్డి, రావుల సత్యం, లక్ష్మి, చిలకరాజు శ్రీను, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



డిపో అసిస్టెంట్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కల్మలచెరువు గ్రామస్తులు

గరిడేపల్లి : మండల పరిధిలోని కల్మలచెరువు గ్రామానికి ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని సర్పంచ్ మూలగుండ్ల విజయసీతారాంరెడ్డి కోరారు. ఈమేరకు గురువారం మిర్యాలగూడ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్మలచెరువు గ్రామానికి ప్రతిరోజు మూడు ట్రిప్పుల బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరారు. బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, వృద్ధులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బచ్చలకూరి మట్టయ్య, మూలగుండ్ల సీతారాంరెడ్డి, మీసాల యోహాన్, బాలస్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

దారి ఇలా.. బడికి చేరేదెలా?

- పొలాల మధ్యలో నుంచి ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలకు బాట
- ఇరుకు దారిలో విద్యార్థుల అవస్థలు
- పాముల సంచారంతో భయాందోళన
- అంగన్‌వాడీ కేంద్రం అక్కడే..
- రోడ్డు ఏర్పాటు చేయాలని పిల్లల తల్లిదండ్రుల వేడుకోలు



ఇందిరానగర్ పాఠశాలకు పొలాల మధ్య నుంచి ఉన్న బాట



కాలనీ నుంచి పాఠశాలకు నేరుగా రోడ్డు ఏర్పాటు చేసే అవకాశం ఉన్న ప్రదేశం

చిలుకూరు : కాలం మారుతున్న కొద్దీ కార్పొరేట్ పాఠశాలలు ఆధునిక టెక్నాలజీతో ముందుకు దూసుకొని పోతుంటే ప్రభుత్వ పాఠశాలలు మాత్రం కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదు. చిలుకూరు మండలం బేతవోలు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం కూడా సక్రమంగా లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పాఠశాలకు పొలాల్లో నుంచి ఏర్పాటు చేసిన బాట ద్వారా వెళ్తున్నారు. అది కూడా ఇరుకుగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా అంగన్‌వాడీ కేంద్రాన్ని సైతం పాఠశాల ఆవరణంలో పొలాల మధ్యలోనే ఏర్పాటు చేశారు. దీంతో 30 మంది చిన్నారులు పొలాల మధ్య ఉన్న దారి నుంచే అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్తున్నారు. అయితే ప్రాథమిక పాఠశాల నుంచి కాలనీకి వెళ్లేందుకు మరోదారి ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా బాగుంటుందని చిన్నారులు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పొలాల మధ్య నుంచి కాకుండా కాలనీకి దగ్గరగా ఉండే విధంగా మరో మార్గం ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.

పాముల సంచారం

పాఠశాలకు వెళ్లే దారిలో విద్యార్థులకు నిత్యం పాములు కనబడుతుండడంతో భయాందోళన చెందుతున్నారు. పాఠశాల పొలాల మధ్యలో ఉండడంతో ప్రహరీ ఉన్నప్పటికీ పాములు పాఠశాలలోకి వస్తున్నాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు చెబుతున్నారు. కాగా, ఈ పాఠశాలలో 30 మందికి పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇద్దరు ఉపాధ్యాయులు విధులు నిర్వర్తిస్తున్నారు.

తక్షణమే పరిశీలిస్తాం



ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలను తక్షణమే పరిశీలిస్తాం. పాఠశాలకు దారి విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తాం. పాఠశాలకు దగ్గరగా ఉండేలా బాట సౌకర్యం ఏర్పాటుకు కృషి చేస్తాను. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉపాధ్యాయులు నిత్యం అప్రమత్తంగా ఉంటున్నారు.

– సలీమ్ షరీఫ్, ఎంఈఓ

'ఉపాధి' పనులను పకడ్బందీగా నిర్వహించాలి

- డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్



ఓపెన్ ఫోరంలో మాట్లాడుతున్న డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఉపాధి హామీ పనులను పగడ్బందీగా నిర్వహించాలని డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్ అన్నారు. చింతలపాలెం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రెండవ విడత సామాజిక తనిఖీ ఓపెన్ ఫోరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డులు కలిగిన కూలీలందరికీ పని కల్పించాలని అన్నారు. ఎక్కడా లోటు పాట్లు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. సామాజిక తనిఖీలో గుర్తించిన పలు అంశాలను ఓపెన్ ఫోరంలో వివరించారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఎంఈజీఏ- మెగా లోగో ఆవిష్కరణ



లోగో ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

కోదాడఅర్బన్ : ముస్లిం మైనార్టీ ఎంప్లాయీస్ అండర్ గైడర్స్ అసోసియేషన్ (ఎంఎంఈజీఏ- మెగా) లోగోను స్థానిక కౌసర్‌నగర్‌లో ఉన్న మెగా కార్యాలయంలో ఆ అసోసియేషన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదాడ నియోజకవర్గ ముస్లిం మైనార్టీ ఉద్యోగస్తుల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుద్యోగ, యువతీ, యువకులకు, విద్యా, ఉపాధి అవకాశాల్లో చేయూత అందించేందుకు ముస్లి మైనార్టీల్లో సాధికారితను పెంచుటకు ఈ ఆసోసియేషన్ స్థాపించినట్లు తెలిపారు. యూనియన్ గౌరవ సలహాదారుడిగా రిటైర్డ్ ఉద్యోగులు ఎండీ గులాంయజ్దాని, ఎండీ జాఫర్, తాత్కాలిక క్యావర్గ సభ్యులుగా షేక్ జాన్‌పాషా, షేక్ మోయినుద్దీన్, షేక్ సాహెబ్ అలీ, పఠాన్ ఫజులుల్లాఖాన్, షేక్ ఖమర్ సుల్తానా, మహమ్మద్ ఖాన్‌సాబ్, ఎండీ ముస్వీర్‌ను ఎన్నుకున్నట్లు ఎండీ గులాంయజ్దాని తెలిపారు. త్వరలో పూర్తి కార్యవర్గాన్ని ఎన్నుకుంటామన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం

- విద్యుత్ ఎస్ఈ పాల్‌రాజ్



చిలుకూరు : గ్రీవెన్స్ డేలో ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న హరిజనవాడ కాలనీవాసులు



కోదాడఅర్బన్ : వినియోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న విద్యుత్ అధికారులు

చిలుకూరు : విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని సూర్యాపేట జిల్లా విద్యుత్ ఎస్ఈ సీహెచ్.పాల్‌రాజ్ అన్నారు. గురువారం చిలుకూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని వినియోగదారుల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉన్న లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే సాధ్యమైనంత వరకు పరిష్కారం చేస్తామని అన్నారు. చిలుకూరులోని హరిజనవాడ కాలనీవాసులు తమ కాలనీలో కరెంట్ తీగలు ఏర్పాటు చేసి అనేక ఏళ్లు గడుస్తుందని, దీంతో తీగలు తెగి కింద పడుతున్నాయని, తమ సమస్యను పరిష్కరించాలని ఎస్ఈకి వినతిపత్రం అందజేశారు. ఎస్ఈ స్పందించి సిబ్బందితో కలిసి హరిజనవాడలో కరెంట్ స్తంభాలు, తీగలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ వెంకటకృష్ణయ్య, ఏడీఈ వెంకన్న, ఏఈ సైదయ్య, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, ఏఎల్ఎమ్‌లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువులో ఆరు ఫిర్యాదులు

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ఆరు ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. తీగలు కిందకు వేలాడుతున్నాయిని, కరెంటు బిల్లులు అధికంగా వస్తుందని ఫిర్యాదులు వచ్చినట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.పాల్‌రాజ్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ వెంకటేశ్వరరెడ్డి, వినియోగదారులు పాల్గొన్నారు.

కోదాడలో 17 ఫిర్యాదులు

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని సబ్ స్టేషన్‌లో గురువారం నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల గ్రీవెన్స్‌డేలో 17 ఫిర్యాదులు అందినట్లు డీఈ వెంకటకృష్ణయ్య తెలిపారు. వీటిలో అకౌంట్స్‌కు సంబంధించిన 14 కాగా లైన్ షిఫ్టింగ్‌కు సంబంధించిన ఫిర్యాదులు 3 వచ్చినట్లు తెలిపారు. వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఏఏవో రజనీ దేవి, ఏఈ వల్లెల శ్రీనివాసరావు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ గ్రీవెన్స్ డే

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పట్టణ, మండలంలోని విద్యుత్ సమస్యలపై శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు విద్యుత్ ఏఈ రాంప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న విద్యుత్ కార్యాలయంలో నిర్వహించే ఈ గ్రీవెన్స్ డేకు విద్యుత్ జిల్లా, డివిజన్ అధికారులు హాజరవుతారని తెలి పారు. విద్యుత్ సమస్యలు ఉంటే ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ వినియోగదారులు అధికారులకు దరఖాస్తులు అందజేయాలని కోరారు.

గరిడేపల్లిలో..

గరిడేపల్లి : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల కోసం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రావిరాల నగేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్న 12గంటల వరకు ఈ గ్రీవెన్స్ డే జరుగుతుందని, విద్యుత్ శాఖ జిల్లా, డివిజన్, మండల అధికారులు పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని చెప్పారు.

పాలకవీడులో..

పాలకవీడు : విద్యుత్ సమస్యలపై శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గ్రీవెన్స్ (ఫిర్యాదుల స్వీకరణ) డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల విద్యుత్ అధికారి నర్సింహనాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలోని 33బై 11కేవీ సబ్‌స్టేషన్‌లోని సెక్షన్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గృహ వినియోగదారులు, రైతులు గ్రీవెన్స్ డేను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, మండలంలోని వివిధ డిస్ట్రిబ్యూటర్ పరిధి అధికారులు పాల్గొననున్నట్లు తెలిపారు.

నేరేడుచర్లలో..

నేరేడుచర్ల : పట్టణంలోని విద్యుత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు గ్రీవెన్స్‌డే నిర్వహించనున్నట్లు మండల విద్యుత్ అధికారి పందిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యలు ఉంటే వినియోగదారులు గ్రీవెన్స్‌డేలో అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

ఘనంగా ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



మఠంపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ అభిమానులు



హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మండల కేంద్రమైన చింతలపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికక చౌరస్తాలో సీఎం జగన్ పుట్టిన రోజు కేక్ కట్ చేసి మిఠాయిలు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం దాదాపు 30 మంది పేదలకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు మోర్తాల నాగిరెడ్డి, తన్నీరు శ్రీను, కందుల రామకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, పల్లా శ్రీను, మల్‌రెడ్డి సైదిరెడ్డి, కాశయ్య, జానిమియా, వీరారెడ్డి, కోటిరెడ్డి, పిచ్చయ్య, జానకమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లిలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదిన వేడుకలను వైఎస్సార్ అభిమానులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ అభిమానులు, నాయకులు మాజీ సర్పంచ్ ఆదూరి స్రవంతికిషోర్‌రెడ్డి, గాదె జయభారత్‌రెడ్డి, కర్నె వెంకన్న, జార్జిరెడ్డి, ఇన్నారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఏసుమళ్ల రాములు, పాతిమారెడ్డి, జయరాజు, థామస్‌రెడ్డి, బాలశౌరెడ్డి, చిన్నపరెడ్డి, జోసెఫ్‌రెడ్డి, శౌరిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ అభిమానులు

పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలి

మోతె : గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడు డీఏలను వెంటనే చెల్లించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీహెచ్.వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మోతె మండల కేంద్రంలో నిర్వహించిన టీఎస్ యూటీఎఫ్ మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం రద్దు చేయాలని, ఫీజు రియంబర్స్‌మెంట్, మెడికల్ బిల్లులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం టీఎస్‌యూటీఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.శ్రీనయ్య, ప్రధాన కార్యదర్శిగా డి.నరేందర్, ఉపాధ్యక్షులుగా సాయిశ్యాం, సి.కనకమ్మ, కోశాధికారిగా శ్రీనివాస్, కార్యదర్శులుగా పల్లేటి ప్రసాద్, రఘునాయక్, వీరన్న, సురేష్, వీఓటీటీ కన్వీనర్‌గా నర్సయ్య, మహిళా కన్వీనర్‌గా శోభారాణి, క్రీడా కన్వీనర్‌గా సైదులును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య, పాపిరెడ్డి, లాలు పాల్గొన్నారు.


ఉత్తమ్‌ను సన్మానించిన సీపీఐ నాయకులు



మంత్రి ఉత్తమ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని గురువారం సీపీఐ నాయకులు హైదరాబాద్‌లో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ హుజూర్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఉత్తమ్ రెండవసారి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం హర్షణీయమని అన్నారు. స్థానిక సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించాలని కోరినట్లు సీపీఐ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్, సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన, జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉస్తెల నారాయణరెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, మండవ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలి



రత్నవరం వద్ద రహదారిని పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

నడిగూడెం : రత్నవరం నుంచి ఆకుపాముల వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దున్నా సతీష్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన ఆ పార్టీ నాయకులతో కలిసి రహదారిని పరిశీలించారు. రత్నవరం నుంచి తెల్లబల్లి, కోదండరామాపురం గ్రామాల మీదుగా మునగాల మండలం ఆకుపాముల వరకు రహదారిపై కంకర పరిచి, బీటీ పనులు చేపట్టకుండా వదిలేశారని తెలిపారు. దీంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందన్నారు. సంబంధిత అధికారులు త్వరగా రహదారి పనులు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎస్‌కె.లతీఫ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బండారు శోభారాణి, నూకపంగు గుర్వయ్య, రాఘవరావు, పాల్గొన్నారు.

క్రీడా పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్, సిబ్బంది

హుజూర్‌నగర్: హుజూర్‌నగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పీఈటీ మధుసూదన్ తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా పీఈటీ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా ఉప్పలవాయిలో ఇటీవల జరిగిన 9 రాష్ట్రస్థాయి అండర్–14 సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల (బాలుర) క్రీడా పోటీల్లో హుజూర్‌నగర్ గురుకుల విద్యార్థి కె. ప్రవీణ్‌కుమార్ పాల్గొని ప్రథమ బహుమతితో పాటు చాంపియన్‌షిప్ సాధించినట్లు తెలిపారు. అదే విద్యార్థి ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ నెల 19న నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) పోటీల్లో తెలంగాణ తరపున పాల్గొని 4/100 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా కే. శ్రీవిజ్ఞాన్ జూడో కేరళలో నిర్వహించిన జాతీయ పోటీలలో పాల్గొనేందుకు వెళ్లినట్లు చెప్పారు. సీహెచ్. నితిన్‌కుమార్, జి. వీరలక్ష్మీనారాయణ, ఎన్. ఉదయ్, పి. నరేందర్ హనుమకొండ, ఆసిఫాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ, పరుగు పందెం, ఖోఖో పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె. రాధాకష్ణమూర్తి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. నందనాయక్, జేపీపీ రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై రైతులకు అవగాహన



జగన్నాథపురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న మొలుగూరి గోపి

మునగాల : చిరుధాన్యాల సాగుకు ఇది అనువైన సమయమని సిరి ఫౌండేషన్ ప్రతినిధి మొలుగూరి గోపి తెలిపారు. గురువారం జగన్నాథపురంలో రైతులకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి సౌకర్యం ఉన్న రైతులు తమకున్న వ్యవసాయ భూమిలో కొంతమేర చిరుధాన్యాలను తమ కుటుంబ అవసరాల కోసం సాగు చేయాలన్నారు. ప్రతిఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని కోరారు. దీంతో దీర్ఘకాలిక రోగాలైన మధుమేహం, రక్తపోటు అదుపులో ఉంటాయని, క్యాన్సర్ లాంటి వ్యాధులు దరి చేరవన్నారు. రాగి, కొర్ర, అండుకొర్రలు, సామలు, అరికల సాగులో యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాలధారులకు అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణంలోని గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో గురువారం దాత ఎస్వీ విద్యాసంస్థ చైర్మన్ ముత్తినేని సైదేశ్వరరావు అన్నదానం ఏర్పాటు చేసి ప్రారంభించారు. నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాంసింగ్, రంగా, పట్టా నాగరాజు ఉన్నారు.

రేపు కిసాన్ మేళా

గరిడేపల్లి: మండల కేంద్రంలో శనివారం కిసాన్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఇన్‌చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రదర్శన, అధిక సాంద్రత పత్తి సాగు పైన రైతులతో చర్చాగోష్టి నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు



హుజూర్‌నగర్‌రూరల్ : బూరుగడ్డలోని ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు



హుజూర్‌నగర్ : తిరుప్పావై ప్రవచనం ఆలపిస్తున్న దామోదరాచార్యులు



గరిడేపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



మేళ్లచెరువులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో..

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం ఆలయంలో తెల్లవారుజామున సుప్రభాత సేవ, ఆరాధన, పుణ్యాహవచనం, స్వామివార్లకు పంచామృతాలతో అభిషేకం, అష్టోత్తర శతనామావళి, గోత్రనామాలు, సేవాకాలం, ఆళ్వార్లకు మంగళాశాసనం, ఐదవ పాశురతాత్పర్యం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం శ్రీగోదాదేవికి పల్లకీసేవ, తీర్థప్రసాదగోష్టి, ఆరగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గండు సైదులు, ఈఓ ఎంపి లక్ష్మణరావు, ధర్మకర్తలు సురభి కుషల్, పూర్ణ, కనకయ్య, మల్ల య్య, అర్చకులు ముడంబై మనోహరాచార్యులు, హరీష్‌కుమార్ చార్యులు, ఆలయ సిబ్బంది గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు పాల్గొన్నారు.

శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో..

హుజూర్‌నగర్ : పట్టణంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీజ్ఞాన సరస్వతి ఆలయం, శ్రీ వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రాతః కాలార్చన, శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాల అనంతరం టీటీడీ ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి అనుమతితో ముడుంబ దామోదరాచార్యులు తిరుప్పావై ప్రవచనం చేశారు. తమిళంలో ఉన్న తిరుప్పావైలోని పాశుర అర్థాన్ని ఆచార్యులు వీనుల విందుగా వివరించారు. సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించారు. తదుపరి తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయాల చైర్మన్లు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుప్పావై సేవ

మేళ్లచెరువు : మండల కేంద్రంలోని శ్రీభూదేవి సహిత వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం తిరుప్పావై సేవ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి నేత్ర దర్శనం, పూలంగి సేవలతో పాటు స్వామివారికి అభిషేకాలు, పులిహోర, లడ్డు, వడలతో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు, కీతవారిగూడెం, కల్మలచెరువు గ్రామాల్లో ధనుర్మాస ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం గోదాదేవికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సుదర్శనం శ్రీనివాసాచార్యులు, లహరి నరసింహాచార్యులు, రాయపోలు శ్రీరామశర్మ, భద్రశర్మ పాల్గొన్నారు.